క్లుప్తంగా

రైతు వేదికలో ఫిర్యాదుల స్వీకరణ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు పలు అంశాలపై ఇచ్చిన ఫిర్యాదులను శుక్రవారం అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారిని గుర్రం సరిత మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. ఇంకా ఏమైనా తెలియజేయాలంటే వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ద్వారా తెలుసుకోవాలన్నారు. ఏఈఓ రావుల నరేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ పరిశీలన

డిండి : ఈనెల 27న నిర్వహించనున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను శుక్రవారం తహసీల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్‌లో ఉన్న సౌకర్యాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ ఏఆర్ఐ ముస్తఫా ఉన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

వేములపల్లి(మాడుగులపల్లి) : రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, అధికారులు పరిష్కరించాలని సీపీఎం మాడుగులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా బుట్టదాఖలు అవుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, పుల్లెంల శ్రీకర్, బొమ్మకంటి అంజయ్య, నాగయ్య, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటయ్య, రవి పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

చింతపల్లి : మండలంలోని గోడుకొండ్ల, కుర్మేడు, కురంపల్లి వింజమూరు, గ్రామాల్లోని ఉపాధ్యాయులను కలిసి టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాశ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు , సముద్రాల నగేష్, దావ శ్రీనివాస్ మాజీ ఎరిగిశెట్టి అనిత సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, కుక్కడపు, రామకృష్ణ, రాజేష్ సాగర్ బాల్ జంగయ్య గౌడ్, కట్ట సైదులు, గౌడుగు శ్రీనివాస్ యాదవ్, బజారు,మహేష్, గోవింద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పుస్తకాలు బహూకరణ



పుస్తకాలు అందజేస్తున్న మారెడ్డి వెంకట్‌రెడ్డి

గుర్రంపోడు : మండలంలోని నడికూడ జెడ్పీహెచ్ఎస్ లైబ్రరీకి సుమారు రూ.25వేల విలువైన రామాయణ, భాగవత, కథలు, విజ్ఞాన, వినోద తదితర రకాల వంద రకాల పుస్తకాలను శుక్రవారం లయన్స్‌క్లబ్ గెలాక్సీ అధ్యక్షుడు మారెడ్డి వెంకట్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం క్షత్రయ్య మాట్లాడుతూ జీవశాస్త్ర ఉపాధ్యాయుడైన వెంకట్‌రెడ్డి లయన్స్ క్లబ్ ద్వారా సేవలందిస్తూ పాఠశాల బలోపేతానికి సహకారం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు జయరాజ్. శ్రీరంజన్, శంకరయ్య, శోభారాణి, రమాదేవి పాల్గొన్నారు.

సీఎంఆర్ సకాలంలో ఇవ్వని మిల్లులపై చర్యలు



గ్యాస్ గోదాంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్

పెద్దఅడిశర్లపల్లి : కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్)ను సకాలంలో పూర్తి చేయని మిల్లులపై కఠిన చర్యలుంటాయని పౌర సరఫరాల ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ మిల్లర్లను హెచ్చరించారు. శుక్రవారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలోని గణేశ్ రైస్ మిల్లును, గ్యాస్ గిడ్డంగులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల వద్ద గ్యాస్ సిలిండర్లకు అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

ఎన్యుమరేటర్లకు పారితోషికమేదీ?

- సమగ్ర సర్వే చేసి మూడు నెలలు
- స్పందించని ఉన్నతాధికారులు
- ఎదురుచూపుల్లో సర్వే సిబ్బంది



పెద్దవూరలో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

పెద్దవూర: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు నేటికీ పారితోషికం అందలేదు. సర్వే పూర్తయి మూడు నెలలు కావస్తున్నా ఖాతాల్లో పారితోషికం డబ్బులు జమచేయలేదు. సర్వే పూర్తయిన వెంటనే సిబ్బంది ఖాతాల్లో నేరుగా జమ చేసేందుకు ప్రభుత్వం మొదట నిధులు విడుదల చేసినా ఆ తర్వాత నిలిపివేసింది. దీంతో సర్వే చేపట్టిన సిబ్బంది పారితోషికం కోసం ఎదురుచూస్తున్నారు.

గత నవంబర్‌లో సర్వే..

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన వారి రిజర్వేషన్లు పెంచుతామని చేసిన ప్రకటన మేరకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నవంబర్ నెలలో రెండు విడతల్లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టింది. పెద్దవూర మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో 11 మంది సూపర్‌వైజర్లు, 101 మంది (80 ఎస్‌జీటీ ఉపాధ్యాయులు, ఆరుగురు సీఆర్‌పీలు, ఇద్దరు అంగన్‌వాడీ టీచర్లు, ముగ్గురు మల్టీపర్పస్ వర్కర్లు, 10 మంది పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్లు) ఎన్యుమరేటర్లతో మండలంలో మొత్తం 13,398 కుటుంబాల వివరాలను సర్వే చేయించారు. 75 అంశాలతో ఫారంలో ఇచ్చిన ప్రతి అంశాన్ని ఇంటింటికి వెళ్లి యజమానితో మాట్లాడి కచ్చితమైన వివరాలు నమోదు చేశారు. కానీ ఇంతవరకు పారితోషికం అందించలేదు. సర్వే చేసిన వివరాలను ప్రైవేట్ డాటా ఎంట్రీ ఆపరేటర్లతో ఆన్‌లైన్‌లో నమోదు చేసినా వారికి డబ్బులు ఇవ్వలేదు. ఇటు సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు చేసిన పనికి వేతనాలు అందకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో సర్వే చేసిన సమయంలో మిస్ అయిన కుటుంబాల ఇళ్లకు వెళ్లి మళ్లీ సర్వే చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ నేపథ్యంలో చేసిన సర్వేకే డబ్బులు ఇవ్వలేదని, మళ్లీ సర్వే ఏంటని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా వేతనం ఇవ్వాలని సర్వే సిబ్బంది కోరుతున్నారు.

నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలి

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి



చింతపల్లి : నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చింతపల్లి : నర్సరీల్లో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని నర్సరీని ఆయన పరిశీలించి మాట్లాడారు. వేసవిలో మొక్కల సంరక్షణ బాధ్యత పకడ్బందీగా ఉండాలని సూచించారు. వేసవి కారణంగా మొక్కలు చనిపోకుండా ఎప్పటికప్పుడు అధికారులు నర్సరీలను పరిశీలించి మొక్కల అభివృద్ధికి కావాల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ సుజాత, ఏపీఓ శౌరిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

నర్సరీ పరిశీలన

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కోల్‌ముంతల పహాడ్ గ్రామ పరిధిలోని తెలంగాణ వన నర్సరీ కేంద్రాన్ని డీఆర్‌డీఓ పీడీ శేఖర్‌రెడ్డి శుక్రవారం నర్సరీల పరిశీలన, శిక్షణలో భాగంగా పంచాయతీ కార్యదర్శులకు ఎస్ఆర్ఈజీఎస్ సిబబందికి పలు సూచనలు చేశారు. నర్సరీలో మొక్కల పెంపకంలో తీసుకుంటున్న చర్యలు, నీటిని అందించే విధానం, తీసుకుంటున్న జాగ్రత్తలకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజురెడ్డి, ఏపీఓ రామచంద్రనాయక్, కోల్‌ముంతలపహాడ్ పంచాయతీ కార్యదర్శి నరేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యర్శులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ చాటిన చిన్నారులకు అభినందన



చిన్నారులను అభినందిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి

పెద్దవూర : మండలంలోని చలకుర్తి గ్రామానికి చెందిన పాతనబోయిన విహాస్, సుదీక్షలను నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి శుక్రవారం అభినందించారు. విశాఖపట్నంలో నిర్వహించిన 8వ అంతర్జాతీయ కరాటే పోటీల్లో విహాస్ అండర్-9 విభాగంలో కటా, కుముతే విభాగాల్లో రెండు బంగారు పతకాలను, సుదీక్ష అండర్-10 విభాగంలో కటా విభాగంలో కాంస్య పతకం, కుముతే విభాగంలో వెండి పతకాలను గెలుచుకున్నారు. వీరిద్దరు అక్కాతమ్ముళ్లు కావడం విశేషం. చిన్నతనంలోనే చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు గెల్చుకోవడం అభినందనీయమని ఎంపీ రఘువీర్‌రెడ్డి అన్నారు. టైకూన్ మీడియా నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో తెలంగాణ బిజినెస్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న యువ పారిశ్రామికవేత్త సంతోష్‌కుమార్‌ను అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు ఈ-బైక్‌ల ఆవశ్యకతను తెలియజేస్తూ పలువురికి అవగాహన కల్పిస్తూ సంతోష్‌కుమార్ యువ పారిశ్రామికవేత్తలకు ఆదర్శంగా నిలవడం హర్షనీయమన్నారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

త్రిపురారం : ఆలిండియా బంజారా సేవా సంఘం సాగర్ నియోజక వర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హాలియాలో నిర్వహించనున్న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని త్రిపురారం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆలిండియా బంజారా సేవా సంఘం సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామల నుంచి గిరిజనులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగి సాగర్ మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భక్తాంజనేయ స్వామి ఆలయంలో క్షీరాధివాసం



క్షీరాధివాసం పూజలు నిర్వహిస్తున్న ఆంజనేయ స్వామి భక్తులు

హాలియా : పట్టణంలోని స్వయంభూ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆలయంలో క్షీరాధివాస పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ నంది వెలుగు శ్రీబాలాజీ గురుకల్, త్రిశతాధిక ప్రతిష్ఠాచార్యుల బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయంలో పలు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి క్షీరాభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దాత బండి లక్ష్మినారాయణ సౌజన్యంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సురభి రాంబాబు ఆధ్వర్యంలో సంఘం తరఫున రూ.25,116లు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ మేడిపల్లి మోహన్‌రావు, గౌరవ అధ్యక్షుడు నారాయణ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త చిట్టిపోలు యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, ఆలయ పాలకవర్గం, పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి అనుమతి తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సురేష్‌కుమార్

వేములపల్లి(మాడుగులపల్లి) : 'మన ఇసుక' యాప్‌లో ట్రాక్టర్‌కు రూ.100 చెల్లించి ఇసుక రవాణకు పంచాయతీ కార్యదర్శి అనుమతి పొందాలని తహసీల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఆదేశానుసారం ఇసుక అక్రమ రవాణ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆయన పంచాయతీ కార్యదర్శులతో మాడుగులపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతి పొందిన వారు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక రవాణ చేయాలని, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుకను రవాణా చేస్తే చట్టరిత్యా చర్యలు తప్పవన్నారు. మొదటిసారి అక్రమంగా తరలిస్తే రూ.5వేల జరిమానా, రెండోసారి అక్రమంగా తరలిస్తే రూ.15వేలతోపాటు రెండు నెలలు ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమలస్వామి, ఎస్ఐ కృష్ణయ్య, ఎంపీఓ సంగీత ఉన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం గుడిపల్లి మండలంలోని కోదండాపురం పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలయ పూజారి శ్రీ కోమండూరి శ్రీనివాసచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు వెంకటరమణాచారి, సైదిరెడ్డి, ఇందిరామహేందర్, భిక్షమయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పాలి



మిర్యాలగూడ : డ్యాన్స్ చేస్తున్న కాకతీయ పాఠశాల విద్యార్థినులు

దేవరకొండ : నేటి తరానికి తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డా.కె.పృథు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని కళాశాల తెలుగు, ఆంగ్ల విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మాతృభాష ఉనికిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భావ ప్రసరణకు మాతృభాషను మించిన సాధనం లేదని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కోటయ్య, ప్రభాకర్, లింగమయ్య, శ్రీను, యాదయ్య, విద్యార్థులున్నారు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

మిర్యాలగూడ : పట్టణంలోని కాకతీయ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, భరతనాట్యం, పిట్టలదొర, దేశ భక్తి, తెలంగాణ సంస్కృతి వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చీదళ్ల వెంకట్, ప్రిన్సిపాల్ సతీశ్‌లు మాట్లాడుతూ మాతృభాషాను ఎవరూ మరిచిపోవద్దని, మాతృభాషా వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకే ఫౌండేషన్ సేవలు అభినందనీయం



బారికేడ్లు ప్రారంభిస్తున్న ఎస్ఐ సతీష్‌రెడ్డి

హాలియా : పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో రోడ్డు ప్రమాదాల నివారణకు ఏకే ఫౌండేషన్ చేసిన కృషి అభినందనీయమని హాలియా ఎస్ఐ సతీష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులోని కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు అడ్వకేట్ కట్టెబోయిన అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బారికేడ్లను ఎస్ఐ సతీష్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. మిర్యాలగూడ రోడ్డులో వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్ రూ.30వేలతో రెండు బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రహదారి భద్రత చర్యలు తీసుకోవడం తనవంతు బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సాయి బృందవన్ కాలనీ అధ్యక్షుడు అలుగుల శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది జానీ మైకల్, మన్నెం కోటి, మోకారాల అనిల్, గంగుల అంజి యాదవ్, శివ యాదవ్, ప్రసాద్ ముదిరాజ్, సైదులు గౌడ్, మధు, మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

సాముహిక అనగాష్టమి వ్రతాలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రైల్వే కాలనీలో శ్రీసాయిదత్తాశ్రమంలో శుక్రవారం అనగాష్టమి వ్రతాలను మహిళలు నిర్వహించారు. తెల్లవారు ఝామున దత్తాత్రేయను అభిషేకం చేసిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వ్రతాలను చేసేందుకు మహిళలు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, భాగ్యలక్ష్మి, కల్యాణి తదితరులు ఉన్నారు.



వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

దేవరకొండ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పి.వెంకట్‌రెడ్డి అన్నారు. పీఆర్టీయూ-టీఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆయన దేవరకొండలో ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానికంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్, జానారెడ్డి, సుంకరి భిక్షంగౌడ్, నారాయణరెడ్డి, దామోదర్, లోక్యా నాయక్, పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



యాద్గార్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

మిర్యాలగూడ : మండలంలోని యాద్గార్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ముఖ్యమంత్రిగా, మంత్రులుగా, కలెక్టర్‌గా, ఇతర అధికారులుగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ లావూరి బాలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, సైదయ్య, మహేశ్వర్, విజయ, శ్రీశైలం, సైదయ్య, రాము, వెంకటరత్నం, పుష్ప ఉన్నారు.

నెలలను నిండని పాపకు వైద్యం

- 69 రోజుల పాటు చికిత్స



మాట్లాడుతున్న వైద్యురాలు జీవనజ్యోతి

మిర్యాలగూడ : నెలలు నిండకముందు జన్మించిన పాపకు 69 రోజుల పాటు చికిత్స అందించి పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేశామని మిర్యాలగూడలోని జ్యోతి ఆస్పత్రి వైద్యులు జీవనజ్యోతి, అమూల్య, రమేష్, వేణుగోపాలరావు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ మండలంలోని చిన్నసూరారం గ్రామానికి చెందిన ఏర్ల అశోక్, రమ్యల దంపతులకు రెండవ కాన్పులో ఆరు నెలలకే పురిటి నొప్పులు రావడంతో 14 డిసెంబర్ 2024న జ్యోతి ఆస్పత్రిలో నార్మల్ డెలివరీ చేశామని తెలిపారు. డెలివరీ రోజున శిశువు బరువు 850 గ్రాములు ఉండగా.. 69 రోజులు ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందించగా.. ఇప్పుడు 1.40 కేజీల బరువు ఉందని పేర్కొన్నారు. పాప ఆరోగ్యంగా నిలకడగా ఉండడంతో శుక్రవారం డిశ్చార్జ్ చేశామని తెలిపారు. బేబీ ప్రాణాలు కాపాడడంతో ఎంతో సంతోషం ఉందన్నారు. ఈ పాపకు పూర్తి వైద్య సేవలు ఆరోగ్యశ్రీలో అందించినట్లు ఆరోగ్యశ్రీ ఇన్‌చార్జి బషీర్ తెలిపారు.


'అరోపణలు అవాస్తవం'

దేవరకొండ : యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు ముదిగొండ ఎల్లేష్, దేవరకొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముకురోజు రాజు అన్నారు. శుక్రవారం దేవరకొండలో వేర్వేరు సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. పల్లె ప్రకృతివనంలో పని చేసిన కూలీల నిధులను కిన్నెర ఫౌండేషన్‌లో జమ అయినట్లు కొంతమంది అవినీతి ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. దళిత రాజకీయ నాయకులు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఎల్లేశ్ తెలిపారు. అలాగే కొందరు కావాలనే ఆరోపణలు చేస్తున్నారని రాజు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు నల్ల శ్రీకాంత్, దుబ్బ చరణ్, కొమ్ము రాజశేఖర్, యాదయ్య, మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మంగ్యానాయక్, మహ్మద్ ఇస్మాయిల్, సుజిత్‌యాదవ్, దుబ్బ చరణ్, నేనావత్ మోతీలాల్, శేఖర్‌గౌడ్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులానికి ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలకు ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను మంజూరు చేసినట్లు మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పశువుల తెలిపారు. శుక్రవారం హిల్‌కాలనీలోని గురుకుల విద్యాలయంలో అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించి మంజూరు పత్రాన్ని అందజేశారు. అనంతరం బిగ్ బ్రదర్ ఫౌండేషన్ సహకారంతో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. రూ.20వేల విలువైన గ్రంథాలయ సామాగ్రి, రూ.10వేల విలువైన పుస్తకాలను అందజేశారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివనాయక్, ఏటీపీ హనుమంతు, లైబ్రేరియన్ అజయ్‌చంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రఘువీర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సారా తయారీ స్థావరాలపై దాడి



బెల్లం పానకం ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు


పెద్దఅడిశర్లపల్లి : మండలంలో శుక్రవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిల్కమర్రి, పలుగుతండా, చింతల్‌తండా గ్రామాల్లోని నాటుసారా తయారీ స్థావరాలపై దాడి చేసి 15లీటర్ల సారా, 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లేష్, సిబ్బంది నాగరాజు, శేఖర్ రెడ్డి, హరీశ్, పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

త్రిపురారం : గురుకులాల్లో 5, నుంచి 9వ తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిడమనూరు గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఉషారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఎస్ఆర్‌టీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష ఉంటుందని బాల్ పాయింట్ పెన్నులు, హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్‌లు తప్పనిసరిగా తీసుకొని రావాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిచేసినట్లు తెలిపారు.

మిర్యాలగూడ అర్బన్ : 2024-2025 విద్యా సంవత్సరంగాను ఐదో తరగతిలో ఖాళీల భర్తీకి ఆదివారం స్థానిక సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రంలో 472 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఈ పరీక్షకు ఎల్రక్టానిక్ పరికరాలు అనుమతించరని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



వైజ్ఞానిక ప్రదర్శనలను వివరిస్తున్న చిన్నారులు

మిర్యాలగూడ : పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో చిన్నారులు 'జూనియర్ జీనియస్' పేరుతో శుక్రవారం నిర్వహించిన స్టూడెంట్స్ లీడ్‌కాన్ఫరెన్స్ అనే శాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు, ఆర్ఎంపీ వైద్యుడు మునీర్‌అహ్మద్, పాఠశాల ప్రిన్సిపాల్ కె.జయరాజన్‌లు మాట్లాడుతూ ఇటువంటి వై జ్ఞానిక ప్రదర్శనల ద్వారా పిల్లల్లో శాస్త్ర, సాంకేతిక విషయాలపై ఆలోచన పెరిగి, నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని భవిష్యత్‌లో శాస్త్రవేత్తలు అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జెన్సీజయరాజన్, హెచ్ఎం సుజయ్‌కుమార్, యరగాని ప్రసాద్, రాధిక, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.